పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## సుందర రామయ్యకి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్ జనవరి 2**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మామ పొన్నెబోయిన సుందర రామయ్య ఉత్తర క్రియల కార్యక్రమం లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం పాల్గొన్నారు. నెల్లూరు కిసాన్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# విద్యా కమిటీ చైర్మన్‌లకు ఉపాధ్యాయులకు వన్ డే ఓరింటేషనల్ ప్రోగ్రాం







**కావలి పెన్ పవర్ జనవరి 2**

కావలి పట్టణంలోని జడ్పీహెచ్ గర్ల్స్ హై స్కూల్ లో గురువారం కావలి పట్టణం మరియు రూరల్ పరిధిలోని 120 స్కూళ్లకు సంబంధించి సుమారు 240 మంది ఆయా గ్రామాల నుంచి వచ్చిన విద్యా కమిటీ చైర్మన్, లకు ఉపాధ్యాయులకు, మండల విద్యాశాఖ అధికారుల బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య, ఆధ్వర్యంలో వన్ డే ఓరింటేషనల్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్పీఓ లు గా మధు, రమణ, చెన్నయ్య, వ్యవహరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విధులు, బాధ్యతలు, బాలల హక్కుల పరిరక్షణ, కమిటీ సమావేశాల విధి విధానాలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠశాల సామాజిక తనిఖీ విధానం, పాఠశాల అభివృద్ధి కి ప్రజల భాగస్వామ్యం, విద్యకు సంబంధించిన సమస్యల, మనబడి మన భవిష్యత్తు, డ్రాప్ అవుట్, మధ్యాహ్న భోజన పథకం, తదితర అంశాలపై వన్ డే శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్, లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూపట్టాలను తారుమారు చేసిన
# రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలి
### ఏ.ఐ.కె.ఎమ్.ఎస్, ఐ.ఎఫ్.టి.యూ,పి.ఓ.డబ్ల్యూ ఆధ్వర్యంలో ధర్నా




**పలమనేరు జనవరి 02,(పెన్ పవర్):**

రీసర్వే పేరుతో ఆన్లైన్లో భూములను మార్పు చేసిన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని, ఆ అధికారులను ఉద్యోగాల నుండీ తొలగించాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్ డిమాండ్ చేశారు. గురువారం మామడుగు పంచాయితీలో జరుగుతున్న రెవెన్యూ సదస్సు వద్ద ఐఎఫ్టియు,ఏఐకెఎంఎస్ మరియు పిఓడబ్ల్యూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు సురేంద్రనాథ్,ఉమాపతి నాయుడు, యోగేష్, వెంకట్రామిరెడ్డి మాట్లాడాతూ..2010వ సంవత్సరంలో జర్నలిస్టు దీన అను అతనికి ప్రభుత్వం మామడుగు రెవిన్యూలో 799-5, 799-3 సర్వేలో రెండు ఎకరాల 14 సెంట్లకు పట్టా ఇచ్చారని,ఆన్లైన్ కూడ చేశారని,కాగా ఈ భూమిపై బ్యాంకు ఋణం కూడా తీసుకోవడం జరిగిందన్నారు. రైతు భరోసా,పీఎం కిసాన్ పథకాలలో డబ్బులు కూడా పడుతున్నాయని, అంతకు ముందు దీన చనిపోయిన తర్వాత 2015లో ఆయన భార్య వి.ఆర్.జ్యోతి పేరుతో పట్టామార్పు చేసి,ఆన్లైన్ కూడా చేశారు.అయితే 2023వ సంవత్సరంలో రీసర్వే నందు జ్యోతి పైన ఉన్నటువంటి భూమిని,ఎటువంటి సంబంధంలేని గజ్జల వెంకటప్ప పేరుతో మార్పు చేశారని,ఇది చాలా దారుణమని అన్నారు. 15 సంవత్సరాల క్రితం చనిపోయిన గజ్జల వెంకటప్ప పేరుతో పట్టాను మార్పు చేయడం చాలా దారుణమని,ఇది పూర్తిగా రెవెన్యూ అధికారుల అవినీతికి నిదర్శనమని నాయకులు అభివర్ణించారు. తప్పు జరిగిందని, పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి తప్పులు జరగకుండా ఉండాలంటే అధికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కావున వెంటనే భూమిని జ్యోతి పైన మార్పుచేసి,తరువాత భూమిని సర్వే చేసి స్వాధీనం చేయాలని కోరారు.సమస్యను పరిష్కరించమని ప్రస్తుత తహసీల్దార్ దగ్గరికి వెళితే నిర్లక్ష్యంగా జవాబు చెప్తున్నారని,ప్రజలతో ఎలా ప్రవర్తించాలో కూడా తాసిల్దార్ కు తెలియడం లేదని ఆరోపించారు. వీఆర్.జ్యోతి మాట్లాడుతూ.. నా భర్త చనిపోయినాడని, నాకు ఇద్దరు అమ్మాయిలు,అందులోఒకరికి వివాహం అయ్యిందని,ఇంకొక అమ్మాయికి వివాహం చెయ్యాలని భూమి పైన ఆధారపడి ఉన్నానని,రెవిన్యూ అధికారులు ఇలా మార్పు చేయడం వలన మా కుటుంబం తీవ్ర ఆవేదనకు గురవుతున్నామని, గద్గద స్వరంతో ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు ఋణం రెన్యువల్ చేయడానికి బ్యాంకుకు వెళితే నీపేరు పైన భూమి లేదని బ్యాంకు వారు చెప్పడంతో ఆవేదనకు గురయ్యానని,రెన్యువల్ చేయకపోవడం వల్ల వడ్డీ పెరుగుతుందని, కావున జిల్లా పైఅధికారులు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు కల్పించుకొని నా భూమిని నాకు స్వాధీనం చేయాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఇర్షాద్, నాయకులు లక్ష్మి, శకుంతల,సరోజ. తిప్పక్క తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మాజీ ఎమ్మెల్యే



**కావలి పెన్ పవర్ జనవరి 2**

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బొకే అందజేసి శాలువాతో సత్కరించారు.

## నూతన సబ్ రిజిస్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.వి.రాధాకృష్ణమూర్తి

**కావలి పెన్ పవర్ జనవరి 2**

కావలి పట్టణంలో ఇప్పటిదాకా సబ్ రిజిస్టర్ గా పనిచేసిన ఎస్. సుమలత అనేక వివాదాస్పద రాలుగా మారడం, కావలి పట్టణంలో ఆమె నియామకమే ఒక సంచలనం అయితే కావలి పట్టణ ప్రజల్ని అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేసిన విషయం తెలిసినదే. ప్రస్తుతం ఆమె స్థానంలో బుధవారం సబ్ రిజిస్టర్ గా కె.వి రాధాకృష్ణమూర్తి డిప్యూటేషన్ పై నియామకం జరిగింది. ప్రస్తుతం పని చేస్తున్న సుమలత నెల్లూరు స్టోనేస్ పేటకు డిప్యూటేషన్ మీద వెళ్లడం జరిగింది అక్కడ పని చేయుచున్న కె.వి రాధాకృష్ణమూర్తి బుధవారం కావలి డిప్యూటేషన్ పై సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో మార్కాపురంలో పనిచేశానని ప్రజలకు మంచి సేవలందిచానని , అలాగే కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఎక్కడ కూడా అవకతవకలు, అక్రమాలు జరగకుండా శాసనసభ్యుని కి నా వలన కీర్తి ప్రతిష్టలు తీసుకొస్తానని తెలిపారు.



## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**నెల్లూరు బ్యూరో పెన్ పవర్ జనవరి 2**

సర్వేపల్లి నియోజకవర్గంలో 11 మందికి మంజూరైన రూ.10.09 లక్షల చెక్కులను గురువారం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు పొందిన వారితో పాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని పేర్కొన్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉదారంగా సాయం మంజూరు చేస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడికి ధన్యవాదములు తెలియజేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.



## కావలి పురపాలక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన కమిషనర్ జి. శ్రావణ్ కుమార్




**కావలి పెన్ పవర్ జనవరి 2**

కావలి పట్టణంలో నూతన సంవత్సరంలో మున్సిపల్ సిబ్బంది ద్వారా చేపట్టబోయే కార్యక్రమాల మీద మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో గురువారం కమిషనర్ జి శ్రావణ్ కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొట్టమొదటిగా కావలి పురపాలక సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. కావలి పట్టణంలో కొన్ని ప్రాంతాలలో చెత్త విస్తృతంగా పడవేస్తూ గృహాల దగ్గర పరిశు భ్రంగా ఉండవలసిన ప్రదేశములు వ్యర్థాలను వేస్తున్నారు. ఆ ప్రదేశాన్ని సుందరంగా తీర్చిదిద్ది అక్కడ తులసి చెట్లను నాటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తలపించే విధంగా చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. అలాగే నూతన సంవత్సరంలో కావలి నియోజకవర్గం ఏ విధంగా చెత్త రహిత ప్రాంతముగా స్వచ్ఛభారత్ లో భాగంగా కావలి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ఒక ప్రణాళికను రూపొందిస్తున్నట్లు, ఈ ప్రణాళికలో ముఖ్యమైన అంశాలు చర్చిస్తున్నట్లు తెలిపారు. అలాగే కావలి పట్టణంలో పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పారిశుద్ధ్య కార్మికులకు ఏ విధంగా చేస్తే కావలి పట్టణం క్లీన్ అండ్ గ్రీన్ గా చేయాలి, అలాగే డ్రైనేజ్ వ్యవస్థ త్రాగునీటిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అలాగే కావలి శాసనసభ్యులు ఆదేశాల మేరకు కావలి పట్టణాన్నీ సుందరంగా తీర్చిదిద్దేందుకు నూతన సంవత్సరంలో కావలి పట్టణ ప్రజలు మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా

## ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 02**

డ్రోన్స్ ద్వారా లా ఆర్డర్, నేర నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు, దొంగల్ని గుర్తించడం, పారిపోతున్న వారిని ఛేజ్ చేయడం, పలు బందోబస్తులపై నిఘా కు అనుకూలంగా,ఉపయోగకరంగా ఉంటాయని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. పొదిలి సర్కిల్ పరిధిలో లా ఆర్డర్ కాపాడుట, నేరాలు ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు కొనకనమిట్ల మండలం, బచ్చలకూరపాడు గ్రామానికి చెందిన కాసు వెంకటేశ్వర రెడ్డి (ఎన్ఆర్ఐ) అనే వ్యక్తి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అత్యాధునిక సాంకేతికత కూడిన ఒక డ్రోన్ డిజేఐ ఎయిర్ 3ఎస్ ను అందజేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని స్మార్ట్ పోలీసింగ్ విధానంతో ముందుకు సాగుతున్న ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో ఒక ఎన్ఆర్ఐ వ్యక్తి తన స్వదేశానికి సేవ చేసే ఉద్దేశంతో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను స్పాన్సర్ చేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ డ్రోన్స్ ద్వారా బహిరంగ సభలు, జాతరలు/ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ ద్వారా అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట,అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, చైన్? స్నాచింగ్, చోరీలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చన్నారు. హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, డ్రగ్స్ విక్రయం/సేవించడం, మారుమూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం%లల% వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రోన్లతో కవర్ చేసిన విజువల్స్ సేవ్ చేస్తాయని తెలిపారు. కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుంటుందన్నారు. ప్రస్తుతం 12 డ్రోన్లు ఎగురవేస్తున్నామని, త్వరలోనే జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రోన్లు ఎగురవేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, పొదిలి సిఐ టి.వెంకటేశ్వర్లు, కె.కె.మిట్ల ఎస్సై రాజ్ కుమార్, తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోచర్లలో వరి నాట్లు వేసిన సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ








**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 02**

మండలం పరిధిలోని మోచర్ల మరియు చేవూరు రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన గురువారం పొలం పిలుస్తోంది మరియు పొలంబడి కార్యక్రమాలను నిర్వహించారు. మోచర్లలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి తమ కార్యక్రమంలో కందుకూరు సబ్-కలెక్టర్ తిరుమణి శ్రీపూజ పాల్గొని వరి నాట్లు వేసి అబ్బుర పరిచారు. పొలాన్ని సందర్శించి వరినాట్లు వేయుచున్న వారితో కొంత సమయం ముచ్చటించారు. వ్యసాయాధికారుల సూచనలు సలహాలు పాటించి మేలైన దిగుబడులు సాధించాలని రైతులకు ఆమె సూచించారు. తదుపరి మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ చేవూరు పొలంబడి కార్యక్రమములో మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా నానో ఎరువు అయినటువంటి నానో యూరియా ఎరువును అలవాటు చేసుకోవడం ఎంతో మంచిదని, ఒక బస్తాలో లభించే పోషకాలు అర లీటర్ నానో యూరియా బాటిల్ లో లభ్యమౌతుంది. బస్తాలో నత్రజని లభ్యత 50 శాతం కంటే తక్కువగా ఉంటుంది కానీ, నానో యూరియాలో లభ్యత 80 శాతం వరకు ఉంటుందన్నారు. ఇది ద్రవరూపములో ఉంటుందన్నారు. అర లీటరు నానో యూరియాను 125 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చెయ్యాలి. యూరియా మోసుకు వెళ్ళడానికి శ్రమించాలి మరియు లగేజి ఖర్చు ఉంటుంది కానీ అర లీటరు నానో యూరియా బాటిల్ సింపుల్ గా జేబులో పెట్టుకు వెళ్ళవచ్చు. అర లీటరు నానో యూరియాన బాటిల్ 240 రూపాయలు మాత్రమే. ఇది ఇఫ్ కో కంపెనీ వారు తయారుచేసి ఉన్నారన్నారు. పరిశోధనల్లో ఋజువుపరచడం జరిగినదన్నారు. కావున యూరియా బస్తాల కొరకు ఎదురు చూడకుండా నానో యూరియా వాడకాన్ని అలవర్చుకోవాలని మనవిచేశారు. ఈకార్యక్రమములో డెప్యూటీ తహశీల్దార్ ఎస్.విజయ్ భాస్కర్, ఇంచార్జ్ వీ.ఆర్.ఓ చెన్నకేశవులు, మోచర్ల, గ్రామ ఉద్యాన/వ్యవసాయ సహాయకులు జీ.ఝాన్సీ, పీ.రఘు, గ్రామనాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఒంగోలు సబ్ డివిజన్‌లో 30 పోలీస్ యాక్టు అమలు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 02**

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో తేది జనవరి 01 నుండి 31వరకు 30 పోలీస్ యాక్టు అమల్లో ఉన్నందున్న ప్రజా సంఘాలు, యూనియన్లు, రాజకీయ పార్టీలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు పోలీస్ ఉన్నతాధికారులు అనుమతి లేనిదే నిర్వహించరాదని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన యెడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఒంగోలు డిఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## విద్యార్థుల ప్రేమాభిమానం మరువలేనిది

**స్వయంగా ఎంతో నైపుణ్యంతో తయారు చేసి అందించిన పూల బొకేలు అద్భుతం,అభినందనీయం.**

**అల్లినగరం లోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు.**

**తమను, ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులను అభినందించిన హెడ్మాస్టర్ గురుస్వామి.**







**కొమరోలు పెన్ పవర్ జనవరి 2**

విద్యార్థులు స్వయంగా ఎంతో నైపుణ్యంతో అందంగా తయారు చేసిన పూల బొకేలతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను సన్మానించి వారిపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు .ఈ అపురూప సంఘటన కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా హై స్కూల్లో గురువారం జరిగింది .నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా జనవరి ఒకటో తేదీ బుధవారం మండలంలోని పాఠశాలలకు ఐచ్చిక సెలవును విద్యాశాఖ ప్రకటించింది. దీనితో నూతన సంవత్సర వేడుకలను మండలం లోని పలు పాఠశాలల్లో గురువారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా, ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. అందులో భాగంగా అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి , ఉపాధ్యాయుల పై ఉన్న అభిమానాన్ని, అనురాగాన్ని, గురుభక్తిని ప్రత్యేకంగా చాటుకున్నారు. విద్యార్థులు రకరకాల పూలు సేకరించి పూల బొకేలను ఎంతో నైపుణ్యంతో అందంగా తయారు చేశారు .వాటిని ప్రధానోపాధ్యాయులు గురుస్వామికి ,ఉపాధ్యాయులకు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గురు స్వామిని, ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో స్వయంగా పూల బొకేలను ఎంతో నైపుణ్యంతో అందంగా తయారుచేసి తమకు అందించి తమ పై ఉన్న ప్రేమాభిమానాన్ని విద్యార్థులు చాటుకోవడం తనకు ఎంతో సంతోషంగా, గర్వంగా ఉన్నదని అంటూ ప్రధాన ఉపాధ్యాయులు గురు స్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులందరిని పేరుపేరునా అభినందించి స్వీట్లు పంపిణీ చేశారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్వి నారాయణ , కోటేశ్వరరావు, సుజాత ,చంద్రమోహన్ ,శివరాం, గురువయ్య ,ప్రకాష్ రావు ,ఆఫీస్ సబార్డినేటర్ అశ్విని దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చలో విజయవాడ జయప్రదం చేయండి

**జమకాల నరేష్, పందిటి హరీష్, ఓగురుఏడుకొండలు, బండ్ల సురేష్**



**పెన్ పవర్ పామూరు జనవరి 2**

పట్టణంలోని మదన వెనుగోపాలస్వామి దేవస్థానం ఆవరణలో నందు గురువారం చలో విజయవాడ కరపత్రం ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం యొక్క పవిత్రత విషయంలో వెలువడిన సమాచారం ప్రపంచ వ్యాప్తంగా హిందువులను దిగ్భ్రాంతికి, ఆందోళనకు, ఆక్రోశానికి గురిచేసింది. దేవాలయాల నిర్వహణలో హైందవేతరులను నియమించి హిందువుల విశ్వాసాలతో ఆటలాడుకునే ధోరణి అనేక దేవాలయాల నిర్వహణలో కనపడుతోంది. దేవదాయ ధర్మదాయ శాఖ ద్వారా నిర్వహించబడుచున్న ఆలయాలలో హిందువులు భక్తి శ్రద్ధలతో సమర్పించిన ముడుపులు, కానుకలు దేవాలయ అధికారులు, పాలక మండళ్ళ ద్వారా దుర్వినియోగం అవుతున్నాయి. హిందూ సమాజం స్వతంత్రంగా దేవాలయాలు నిర్వహించుకున్న నాడు హిందువుల ఆలయాలు, ధార్మిక విశ్వాసాలు, పవిత్రత కాపాడబడతాయి. ప్రభుత్వాల ద్వారా హిందూ దేవాలయాల నిర్వహణ చేయడం అనేది రాజ్యాంగంలోని 12, 25, 26 ఆర్టికల్ ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే కాకుండా హిందూ విశ్వాసాలపై తీవ్రమైన దాడి అవుతుంది. దేవాలయ నిర్వహణలలోను, ఆస్తుల విషయంలోనూ ప్రభుత్వాలు దూరంగా ఉండాలని గౌరవ న్యాయస్థానాలు స్పష్టమైన తీర్పులు కూడా ఇచ్చాయి. విదేశీ, విధర్మీయ దురాక్రమణదారులు మరియు పాలకులు హిందూ దేవాలయాలపై దాడులు, దోపిడీలు చేశారు. ఆలయాలను కబ్జాచేసి నిరంతరం లూటీ చేసారు. నేడు కొన్ని రాజకీయ పార్టీలు సెక్యులర్ ముసుగులో హిందూ సాంప్రదాయాలను నాశనం చేయాలనే సంకల్పం చేసుకొని దేవాలయాలను తమ గుప్పెట్లో పెట్టుకొని ఆలయ వ్యవస్థను ఒక పథకం ప్రకారం నాశనం చేస్తున్నాయి. దేశం స్వతంత్రాన్ని పొంది 77 సంవత్సరాలు పూర్తి అయినా హిందువులకు మాత్రం తమ దేవాలయాలు తాము నిర్వహించుకునే స్వతంత్రత నేటికీ రాలేదు. హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తంచేసి, స్వయంప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థకు అప్పగిస్తూ వెంటనే చట్టసవరణ చేయాలని విశ్వ హిందూ పరిషత్ ఒక జాతీయోద్యమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా సెప్టెంబర్ 30 వతేదీన దేవాలయాలకు స్వయంప్రతిపత్తి కలిగిస్తూ చట్టసవరణ చేయాలని కోరుతూ దేశంలోని అన్నిరాష్ట్రాల గవర్నర్లకు మెమొరాండం సమర్పించింది. పూజ్య ధర్మాచార్యుల శుభాశీస్సులతో దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా హిందువుల మనోభావాలను, సమస్యలను అర్థం చేసుకొని ప్రభుత్వాలు వెంటనే స్పందించాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్లోని విజయవాడలో 2025 జనవరి 5వ తేదీన “హైందవ శంఖారావం” భారీ బహిరంగ సభ నిర్వహించబడుతున్నది.కావున హిందూ బంధువులంతా లక్షలాదిగా పాల్గొని ఈ సభను జయప్రదం చేయవలసినదిగానూ, ఈ ఉద్యమానికి బాసటగా, ఊపిరిగా నిలువవలసినదిగా వినమ్రంగా ప్రార్థిస్తున్నాం.హిందూ దేవాలయాలకు స్వయంప్రతిపత్తి, రక్షణ మరియు సమాజ సంరక్షణ కోసం జరుగుతున్న ఈ హైందవ శంఖారావానికి మీరూ మద్దతు పలకండి. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ సభ్యులు జమకాల నరేష్. పందిటి హరీష్,ఓగూరు ఏడుకొండలు,బండ్ల సురేష్ ,కొంజేటి నవీన్ . ధర్మ ప్రచారక్ రావు,ఈర్రి శివారెడ్డి సిద్ధవటం తరుణ్ కుమార్ రెడ్డి,తుపాకుల సాయి రెడ్డి, చింతకుంట్ల హర్షవర్ధన్ ,పేరం సంతోష్,గుత్తి రమణయ్య, ఈరి వెంకటేశ్వర్లు,రాగిపాటి ఆంజనేయులు,జమకాల ఓబులేష్ ,మెంటా ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## 4న మండల సర్వసభ్యాసమావేశం

**పొన్నలూరు పెన్‌పవర్ జనవరి 2**

పొన్నలూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 4వ తేదీన మండల సర్వసభ్యాసమావేశం నిర్వహించబడునని ఎంపీడీఓ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశనికి మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు హాజరుకావాలని మండలంలోని వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని కోరారు.

## మహిళా పోలీస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించి జిల్లా ఎస్పీ






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 02**

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ప్రకాశం జిల్లా గ్రామ/వార్డు సచివాలయం మహిళా పోలీస్ అసోసియేషన్ ఏపీ విడబ్ల్యూఎస్ఈఎంపిబ్ల్యూ ఏ(169/2024) వారు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ చేతుల మీదుగా నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. మహిళా పోలీస్ వారి విధులు, సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకురాగా ఎస్పీ సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సైబర్ క్రైమ్, గంజాయి వంటి మాదకద్రవ్యాలు, చిన్నారులపై జరిగే అకృత్యాలు వంటి ఎన్నో విషయాలు విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి చేపట్టాల్సిన కార్యచరణను దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అసోసియేషన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ఆత్మూరి కరుణ, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ బాపట్ల యామిని, స్టేట్ జాయింట్ సెక్రెటరీ అరుణ ప్రణతి, ఇతర అసోసియేషన్ సభ్యులు జి. అనూష షేక్. షాహినా, కే. జ్యోతి, ఎన్. హిమబిందు పాల్గొన్నారు.

## పోలేరమ్మ గుడి దగ్గర చెట్లు నరికిన కాకుమాను నాగేశ్వరావుపై చర్య తీసుకోవాలి

**రాళ్లపాడు దళితులు డిమాండ్**

**రెవిన్యూ అధికారులకు వినతిపత్రం అందజేత**





**గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 02**

దళితుల ఆరాధ్య దైవంగా కొలుచుకుంటున్న పోలేరమ్మ గుడి దగ్గర ఉన్న మూడు వేప చెట్లను నరికి అమ్ముకుంటున్న దారకానిపాడు నివాసి కాకుమాని నాగేశ్వరరావు పై చర్యలు తీసుకోవాలని, గుడ్లూరు తహసీల్దార్ కు రాళ్లపాడు దళితులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ ఊర్లో ఉన్న పోలేరమ్మ గుడి దగ్గరికి మమ్ములను రానివ్వని కారణంగా, మేము స్వయముగా ఒక గుడి నిర్మించుకొని, గత 25 సంవత్సరాల నుండి పూజలు నిర్వహించుకుంటున్నామని వాళ్లు తెలిపారు. కానీ వారం రోజుల దార కాని పాడు గ్రామానికి చెందిన అగ్రవర్ణ రైతు కాకుమాను నాగేశ్వరరావు, గుడి దగ్గర ఉన్న, మూడు వేప చెట్లను నరికి అమ్ముకున్నాడని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎందుకు చెట్లు కొట్టారు అని అడిగితే, ఈ చెట్లు నావేను, అవసరమైతే ప్రోక్లైన్ తో గుడిని కూడా ధ్వంసం చేస్తానని మమ్మల్ని బెదిరించాడని వినతి పత్రంలో పేర్కొన్నారు. కాకుమాని నాగేశ్వరావు నుండి మమ్ములను కాపాడి, మా దైవం పోలేరమ్మ గుడికి రక్షణ కల్పించాలని రాళ్లపాడు దళితులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్లపాడు దళితులు, ఎర్ర జొన్న మాలకొండయ్య, దగ్గుబాటి రమణయ్య, దన్యాసి స్టాలిన్, వీరయ్య, తల తోటి శీను, దగ్గుబాటి మాల్యాద్రి, సుదర్శ హరి, సిపిఎం నాయకులు, కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలతో కోలాహలంగా మారిన నాయకుల నివాస గృహాలు

**తమ ప్రియతమ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు.**

**శాలువా పూలమాలలు, పండ్లు, బొకేలతో నాయకులకు సన్మానం -కార్యకర్తలకు ఫలహార భోజన సౌకర్యాలు కల్పించిన నాయకులు**







**కొమరోలు పెన్ పవర్ జనవరి 1**

2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బుధవారం పార్టీల కార్యకర్తలు అభిమానులు వివిధ వర్గాల ప్రజలు అధికారులు సిబ్బంది భారీగా తరలి రావడంతో మండలంలోని నాయకుల నివాస గృహాలు కోలాహలంగా మారాయి. కార్యకర్తలు అభిమానులు తమ ప్రియతమ నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి నేతలను శాలువా పూలమాలలు పండ్లు బొకేలతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నూతన సంవత్సరం తొలి రోజున కార్యకర్తల అభిమానులు, తమఅభిమాన నాయకుల ఇళ్లకు వెల్లి శు భాకాంక్షలు తెలపటం సాంప్రదాయంగా వస్తున్నది. అందులో భాగంగా బుధవారం ఉదయం 6 గంటల నుంచి కార్యకర్తలు తమ నాయకులు ఇళ్లకు వెల్లి శుభాకాంక్షలు తెలిపారు. కొమరోలులోని వైసీపీ మండల సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి నివాస గృహానికి కార్యకర్తల అభిమానులు , వివిధ వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చారు .ఆ సందర్భంగా నాదెళ్ల వెంగయ్య చౌదరి ,ఆయన సోదరుడు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు పెద్ద సుబ్బరాయుడు లను కార్యకర్తలు, అభిమానులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .ఆ సందర్భంగా తమ ఇంటికి తరలివచ్చిన కార్యకర్తలు అభిమానులకు వెంగయ్య చౌదరి సోదరులు స్వీట్లు ఫలహార సౌకర్యం కల్పించారు .నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని వెంగయ్య చౌదరి కోరారు. కొమరోలు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన కొమరోలు జడ్పిటి సభ్యులు సారే వెంకట నాయుడు, ఎంపీటీ సభ్యురాలు సారే సుజాత , గ్రామ సర్పంచ్ సారే రమణమ్మ, మాజీ సర్పంచ్ సారె జనార్దన్ నాయుడు లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు చింతలపల్లి పంచాయతీలోని వైసీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు ముఖ్యంగా సారే కుటుంబ అభిమానులు చింతలపల్లి గ్రామానికి భారీ సంఖ్యలో తరలివచ్చారు. సందర్భంగా జడ్పిటి సభ్యులు సారే వెంకట నాయుడు ,ఆ గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు సారే సుజాత ,సర్పంచి సారే రమణమ్మ, మాజీ సర్పంచ్ సారే జనార్ధన్ నాయుడులను కార్యకర్తలు అభిమానులు శాలువా పూల మాలలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు .చింతలపల్లి గ్రామానికి మండలంలోని నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు అభిమానులు కుల మతాలకతీతంగా వివిధ వర్గాల ప్రజలు పలువురు అధికారులు సిబ్బంది అధిక సంఖ్యలో తరలిరావడంతో వెంకట నాయుడు నివాస ప్రాంగణం కోలాహలంగా మారింది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా కార్యకర్త అభిమానులు వస్తు తమ అభిమాన నాయకులకు శు భాకాంక్షలు తెలిపారు .ఆ సందర్భాన్ని పురస్కరించుకొని సారే కుటుంబ సభ్యులు ఫలహారం భోజన సౌకర్యం కల్పించారు .అదే కార్యక్రమంలో జెడ్పిటిసీ సభ్యులు సారి వెంకట నాయుడు, ఎంపిటిసి సభ్యురాలు సుజాత దంపతుల ఏకై కుమారుడు నరసింహనాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు .ఆ సందర్భంగా భారీకే కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.

## ఎన్సిసి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ









**దొనకొండ జనవరి 02 పెన్ పవర్**

మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ హై స్కూల్ పాఠశాల నందు జరుగుతున్న ఎన్సిసి క్యాడేట్స్ యొక్క ట్రైనింగ్ కు ఈరోజు 34 ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు నుండి పి ఐ స్టాప్ సంతోష్కర్ సింగ్ మరియు ఎంవి నారాయణ ఎన్సిసి విద్యార్థులకు ఈ నెలలో జరగబోవు ఏ సర్టిఫికెట్ పరీక్ష గురించి ఫిజికల్ టెస్ట్ మరియు రిటర్న్ టెస్ట్ కు సంబంధించిన ప్రత్యేక శిక్షణ ఇవ్వటం జరిగింది ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో జరగబోయే ఫైనల్ ఏ సర్టిఫికెట్ ఎగ్జామ్ లో మంచి రిజల్ట్ వస్తుందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మరియు ఎన్సిసి కేర్ టేకర్ కాలే నరసింహారావు తెలియజేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నిమిత్తం 34 ఆంధ్ర బెటాలియన్ నుంచి వచ్చిన పి ఏ స్టాఫ్ కు మరియు కమాండింగ్ ఆఫీసర్ మోహన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులు జి కోటేశ్వరరావు గారు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుకు 30 అర్జీలు





**కొనకనమిట్ల పెన్ పవర్ జనవరి 2**

కొనకనమిట్ల మండలంలోని గార్లదిన్నె గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని ముందుగా పొదిలి మాజీ ఏఎంసి చైర్మన్ టీడీపీ సీనియర్ నాయకులు స్వర్గీయ చప్పిడి రామలింగయ్యకి నివాళులు అర్పించి మౌనం పాటించారు.అనంతరం సచివాలయం ఆవరణలో జరుగుతున్న రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొనీ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ముందుగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డినీ పూల మాలలు వేసి,శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు.రికార్డుల క్రమబద్ధికరణ,ఆన్లైన్,కుటుంబ సభ్యుల దృవీకరణ పత్రాలు తదితర సమస్యలు అక్కడికక్కడే పరిష్కరమవుతున్నాయన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రెవిన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను 30 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని అన్నారు.నాగిరెడ్డిపల్లి,గార్లదిన్నె గ్రామాలకు సంబంధించి 30 అర్జీలు వచ్చినట్లు రెవిన్యూ అధికారులు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆవుల సురేష్,ఎంపిడిఓ ఈశ్వరమ్మ, ఈఓపీఆర్డి శ్రీదేవి,మండల అధ్యక్షులు బాబురావు,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి,టీడీపీ నాయకులు భాషాపతి నాయుడు,కుందూరు కాశిరెడ్డి,భీమంజనేయ రెడ్డి టీడీపీ నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సై టి.కిషోర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, టిడిపి నాయకులు

**పెన్ పవర్ పామూరు జనవరి 2**

పట్టణములోని పోలీస్ స్టేషన్ నందు గురువారం ఎస్సై టి కిషోర్ బాబును విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మరియు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టి కిషోర్ బాబుకు శాల్వా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బైరెడ్డి జయరాంరెడ్డి, నర్సింగ్ సాంబయ్య, నొస్సాం నాగేంద్ర చారి,నొస్సాం సుఖేష్ , పెరమణా బాలా చారి మంగంపేట ప్రసాదు ముండ్లమూరి సత్యము నెల్లూరు రఘు విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సూపర్ మార్కెట్ ద్వారా వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**నాణ్యమైన వస్తువులను అందుబాటులో ఉంచాలి.**

**సరసమైన ధరలకు వస్తువులు విక్రయిస్తూ వ్యాపారాన్ని పెంపొందించుకోవాలి.**

**కొమరోలు సూపర్ మార్కెట్ కు ప్రారంభోత్సవం చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 2**

కొమరోలులోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సూపర్ మార్కెట్ కు గురువారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనాలని సూపర్ కె కంపెనీ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తి మేరకు గురువారం కొమరోలు నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సదస్సు విశిష్ట అతిథిగా హాజరయ్యేందుకు వచ్చిన శాసనసభ్యులు అశోక్ రెడ్డి ముందుగా సూపర్ మార్కెట్ కు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఆ సందర్భంగా ఆయన సూపర్ మార్కెట్లో వినియోగదారులకు అందుబాటులో ఉంచిన వస్తువులను పరిశీలించి, వాటి నాణ్యత ధరల గురించి నిర్వాహకులు పిడతల రాజ భరత్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసి సరసమైన ధరలకు వినియోగదారులకు వస్తువులు అందిం చడం అభినందనీయం అన్నారు .నాణ్యమైన వస్తువులను అందుబాటులో ఉంచి మార్కెట్ ధరల తక్కువ ధరలకు వినియోగదారులకు అందించినప్పుడే వ్యాపారం పెరుగుతుందని అన్నారు. అందువల్ల నాణ్యమైన వస్తువులను వినియోగదారులకు అందించాలని సూపర్ మార్కెట్కు వస్తున్న వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి, ముత్తుముల మధుసూదన్ రెడ్డి , మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ,మాజీ సహకార సంఘం అధ్యక్షులు పులకుర్తి వెంకటేశ్వర్లు, కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని ,తదితర తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు సూపర్ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధిలో యాజమాన్యం కమిటీల పాత్ర కీలకం

**పాఠశాలల అభివృద్ధికి యాజమాన్యం కమిటీ పూర్తి సహకారం అందించాలి.**

**విద్య ,అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు సహకరించాలి.**

**యాజమాన్యం కమిటీ ప్రణాళికాబద్ధంగా పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి.**

**కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం.**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 2**

పాఠశాలల అభివృద్ధిలో పాఠశాల యాజమాన్యం కమిటీ పాత్ర ఎంతో కీలకమైందని కొమరోలు ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం తెలిపారు. కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయిలో పాఠశాలల యాజమాన్య కమిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ లకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆ కార్యక్రమంలో బొర్రా వెంకటరత్నం మాట్లాడుతూ, పాఠశాలల అభివృద్ధిలో యాజమాన్యం కమిటీ పాత్ర ఎంతో కీలకమైందని ,వారి సహకారంతోనే పాఠశాలలలో విద్య ,అభివృద్ధి కార్యక్రమాలు బలోపేతం కాగలవని అన్నారు .కమిటీలు చైర్మన్లు ,వైస్ చైర్మన్లు, సభ్యులు తరచుగా పాఠశాలలను సందర్శిస్తూ విద్య, అభివృద్ధి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు, భోజనం నాణ్యత, సుచి ,శుభ్రత తదితర అంశాలను పరిశీలించి ప్రధానోపాధ్యాయులు, కుకింగ్ ఏజెన్సీలకు ,ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు ఇస్తూ తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. అర్ధాంతరంగా చదువు మానివేసిన విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. పాఠశాలలో అభివృద్ధికి కేవలం ప్రభుత్వం పై మాత్రమే ఆధారపడకుండా, దాతల సహకారం కూడా ఎంతో అవసరమని చెప్పారు. పాఠశాలలలో పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమం కూడా యాజమాన్యం కమిటీ తోడ్పాటు అందించాలని కోరారు. తమ గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి తాము ఎంతవరకు సహకారమందించగలము అనే అంశానికి ప్రాధాన్యత ఇచ్చి అమలు చేయాలని ఆయన కోరారు .కాగా ఈ నెల నాలుగో తేదీన మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ ,మండల పరిషత్ యాజమాన్యాల పరిధిలో అన్ని పాఠశాలల్లో పాఠశాల స్థాయి సమావేశాలు ఏర్పాటుచేసి పాఠశాల అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికలను రూపొందించుకోవాలని ఆయన సూచించారు. ఆ కార్యక్రమంలో ఎంఈఓ 1 వెంకటేశ్వర్లు, ప్రభుత్వ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ ,అల్లినగరం మునుగునూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ దాసరి గురు స్వామి, తాటిచెర్ల, రాజుపాలెం జిల్లా పరిషత్ పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి శ్రీనివాసరెడ్డి, గర్రె చంద్రశేఖర్ రాజుపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ మంద రోజ్ సులోచన ,పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్లు ,ఎంఐఎస్ కోఆర్డినేటర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, సిఆర్పిలు పుల్లయ్య ,రామాంజి., ఆదినారాయణ ,ఆంజనేయులు ,ఐ ఈ ఆర్ టి లు శ్రీనివాస్ రెడ్డి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

**- శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు**





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 2**

శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణ జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నెంబర్)

**కేంద్రప్రభుత్వ నూతన విధానం**

**పురుగు మందులు పిచికారిలో తగిన జాగ్రత్తలు తీసుకోండి**

**వాడిన మందుల డబ్బాలు భూమిలో పాతిపెట్టండి**

**మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి**

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 2**

గిద్దలూరు మండలం లో గడికోట, ఆదిమూర్తిపల్లె గ్రామాల్లో లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం గురువారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చిన "ఫార్మర్ రిజిస్ట్రీ " కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించి,దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్ ) కేటాయించటం జరుగుతుందని తెలిపారు.గ్రామ వ్యవసాయ, ఉద్యాన , పట్టుపరిశ్రమ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారని. రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారన్నారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసలు బాటను కల్పించనున్నారన్నారు. భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించేవారు.అర్హులన్నారు. నమోదు చేసేందుకు రైతు ఆధార్ సంఖ్య, పట్టాదారు పాసుబుక్, చరవాణి నంబర్ తీసుకురావాలన్నారు. ప్రయోజనాలు వివరిస్తూ అర్హులైన రైతులను గుర్తించటం, ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల రాయితీలు, భూ ఆధారిత చెల్లింపులు అయినటువంటి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ,



పంటల బీమా,పంట నష్టపరిహారం, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీ ద్వారా వ్యవసాయ పనిముట్లు అందించుట మొదలైనవి ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఉన్నవారికి అందించడం జరుగుతుందన్నారు. సస్య రక్షణ –రైతు భద్రత లో పురుగు మందుల పిచికారీ లో రైతుల గమనించవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.పురుగు మందులు విషపూరితాలు, వీటిని పైరు పై పిచికారి చేసేటప్పుడు కనీసకు జాగ్రత్తలు కూడా తీసుకోవడం లేదని, వాడిన ఖాళీ ముందు డబ్బాలను , సీసాలను భూమిలో పాతి పెట్టకుండా, పొలాల్లో తగలబెట్టకుండా, నివాస ప్రాంతాల్లో చిందరవందరిగా పడవేస్తున్నారు లేదా ఇంటి అవసరాలకు వాడుతున్నారు అందువల్ల గ్రామ పరిసరాలు విషపూరితమై తీవ్ర అనారోగ్య సమస్యలను కలిగిస్తున్నాయి అని తెలిపి,జాగ్రత్త చర్యలను తెలియజేసారు. ఉద్యాన



శాఖధికారిణి విష్ణు ప్రియ మాట్లాడుతూ ప్రస్తుతం మిరప లో నల్ల నల్లి , తామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని నివారణ చర్యలుగా రైతులు ప్రొపగైట్ 57శాతం ఈ సి 400-500 మి. లి,స్పైరోమేసిపెన్ 240 ఎస్ సి 200 మి. లి ఎకరాకు పిచికారీ చేయవలెనని సూచించారు. గ్రామ సభ అనంతరం శనగ, కంది మొదలైన పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు , వాటి నివారణ చర్యలు రైతుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిమూర్తిపల్లి గ్రామ సర్పంచ్ పర్వత వెంకట సుబ్బమ్మ,పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ,వ్యవసాయ విస్తరణ అధికారిశ్రీకాంత్ రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు రాణా ప్రతాప్ నాయక్, సురేఖ,పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ రఘు రైతులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు మరియు ఎస్ఎంసి చైర్మన్‌లకు శిక్షణ



**పుల్లలచెరువు పెన్ పవర్ జనవరి 2**

మండల స్థాయి పాఠశాల యాజమాన్య కమిటీ మరియు ప్రధాన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం. జె ఇందిరా ప్రసాద్ అధ్యక్షతన గురువారం పుల్లలచెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ పాఠశాల పట్ల సహృదయంతో సహకరించి పాఠశాల అభివృద్ధిని పెంపొందించడమే మీ బాధ్యత, పాఠశాల అభివృద్ధి పాఠశాల విద్య కమిటీ చైర్మన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలిసి ఒక ప్రణాళికతో ముందుకు సాగుతే పాఠశాల అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీలు ఎల్లవేళలా విద్యార్థుల అభివృద్ధికి పాటు పడాలని అది బడిలో మీ పిల్లల భవిష్యత్తును మీరు దృష్టిలో పెట్టుకొని సహకరించాలని తెలియజేశారు. విద్యా కమిటీ చైర్మన్ కె కృష్ణయ్య మాట్లాడుతూ ఒక్క పుల్లలచెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో ఏడుగురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.ఇంకా కనీసం ఈ పాఠశాలకు 10 మంది ఉపాధ్యాయులు అవసరమని మండలం మొత్తం మీద 70 మంది ఉపాధ్యాయులు ఉండాల్సింది 27 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రభుత్వం కలుగజేసుకొని ఉపాధ్యాయులు నియమిస్తే ప్రతి పాఠశాలలో విద్యార్థులకు విద్య అందుతుందని, అలాగే చైర్మన్ లకు ప్రధానోపాధ్యాయులు సహకరించి మండలంలోని పాఠశాలలను జిల్లాలోని నెంబర్ వన్ గా తీర్చిదిద్దే విధంగా చూడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఇందిరా ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు ఆర్ మోహన్ బాబు, వి కోటేశ్వరరావు, ఎన్ రమణ, చైర్మన్లు కే కృష్ణయ్య, ఓ వెంకట్ నరసయ్య మరియు మండలంలోని ప్రధానోపాధ్యాయులు,విద్యా కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

## ఒందుట్ల పూసలపాడులో పొలం పిలుస్తుంది

**వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ**





**బేస్తవారిపేట, పెన్ పవర్ జనవరి 2**

మండలంలోని ఒందుట్ల మరియు పూసలపాడు గ్రామాలలో మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ ఆధ్వర్యం లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ కంది పైరును పరిశీలించటం జరిగినది. కందిలో మారుకా మచ్చల పురుగును గమనించడం జరిగినది. మారుకా నివారణకు వేప నూనె 1500 పిపిఎం5ఎంఎల్/ 1లీటరు నీటితో పాటు గా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటరు నీటికి లేదా క్లోరాంట్రినిప్రోల్ 0.4ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలియజేశారు. ఉద్యాన శాఖ విస్తరణ అధికారి శేషగిరి మాట్లాడుతూ రసం పీల్చు పురుగులకు ఫిప్రోనిల్ గుళికలు ఎకరానికి 8 కేజీల చొప్పున వేసుకోవాలి అని మరియు రసం పీల్చు పురుగులకు పసుపు జిగురు అట్టలు ఎకరానికి 15 మరియు నీలం రంగు జిగురు అట్టలు ఎకరానికి 15 చొప్పున పొలం లో నాటుకోవాలి అని తెలిపారు.వేప నూనే 1ఎంఎల్ లేదా ఆజాడిరక్టిన్ 1500 పి.పి.ఎం/3000 పి.పి.ఎం 2ఎంఎల్/లీటర్ నీటికి చొప్పున ఇతర మందులతో కలిపి పిచికారి చేయాలి. వీటితోపాటుగా0.50%వీ% సర్ఫ్ గాని, జిగురు మందులను గాని కలిపి పిచికారి చేయాలి సిఫార్సు చేసిన పురుగుమందులు పిప్రో నిల్ 80 ట 40గ్రాం/ఎకరానికి లేదా ఫ్లక్స మెటామైడ్ 160 ఎంఎల్/ఎకరాకు, పిప్రో నిల్ 40%షఇమిడా క్లోప్రిడ్ 40% 40ఎంఎల్ ఎకరానికి లేదా సయా%ళి%ట్రి నిలిప్రోల్ 10%ట 240ఎంఎల్/ఎకరానికి లేదా స్పైరో టెట్రామాట్ 150% 160 ఎంఎల్/ఎకరానికి లేదా బ్రోఫిన లైట్: 34ఎంఎల్/ఎకరాకు లేదా స్పైనేటో రామ్ 11.71 ఏస్. సీ ట 200ఎంఎల్/ఎకరానికి పై పురుగుమందులను ఉధృతిని బట్టి మార్చి మార్చి పిచికారి చేయాలి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నారా ఆది గణేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్ మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

# ప్రజల ముంగిటికే అధికారులు, భూసమస్యల పరిష్కారమే లక్ష్యం

**రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రభుత్వాన్ని ప్రజల ముందుకు తెచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుతానిదే**

**నాడు ఎన్టీఆర్ మాండలిక వ్యవస్థను తెచ్చి ప్రజాలముంగిటికే ప్రభుతాన్ని తెచ్చారు**

**ప్రస్తుతం అధికారులు మీముందుకు వచ్చారు**

**సమస్యలు చెప్పండి , పరిష్కరించుకొండి -గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 2**



రైతుల సమస్యలను పరిష్కారం చేయటమే ఎన్డీయే కూటమి లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మాండలిక వ్యవస్థను తీసుకువచ్చి ప్రభుత్వాన్ని ప్రజాలముందుకు తెచ్చిన ఘనత తెలుగుదేశం దేనని కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ప్రజల ఇంటి వద్దకే తెచ్చి సమస్యలను ఆడిగితెలుసుకొని వాటిని పరిస్కారం చేసేదిశగా అడుగులు వేశారని అందుకే అధికారులు రెవిన్యూ సదస్సుల ఏర్పాటు చేసి భూ సమస్యల తెలుసుకొని వారిపరిధిలోనే పరిష్కరిచటం బృహత్తరకార్యక్రం అని పేర్కొన్నారు . ఇటువంటి సౌకర్యం ఎక్కడా లేదన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గురువారం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పెన్ పవర్ తో మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులు రూపకల్పన ఒక బృహత్తర కార్యక్రమం అన్నారు. గత వైకాపా ప్రభుత్వం వ్యవస్థ లను నిర్వీర్యం చేసిందని అందులో రెవెన్యూ ఒకటని, ఆ సమయంలో రైతుల భూముల కబ్జాకు గురికావడంతో పాటు ,అదంగల్ , ఆరెస్సార్ తదితర రికార్డులో రైతుల పేర్లు మారిపోయి ,ఆస్థానంలో మరో రైతు పేరు నమోదు , రీ సర్వేల్లో భారీ అవకతవకలు జలిగాయని , ఈదుస్థినుంచి రైతును గట్టెక్కించటమే లక్ష్యంగా రైతు సదస్సులన్నారు. ఆకుఉపమునుంచి రైతుకు విముక్తి కల్పిస్తున్నామన్నారు ఈ సదస్సు ల ద్వారా ఎన్నో భూ సమస్యలు వెలుగుచూసి పరిష్కరింపబడ్డాయన్నారు. ఫలితంగా రైతు గుండెమీద చెయ్యివేసుకుని పడుకుంటున్నారని, ప్రధానంగా వైకాపా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ను రద్దు చేయటమే రైతులకు ఎంతో మేలు చేసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రతి సారి రైతు సంక్షేమం కోసం ఎన్నోకార్యక్రమాలు చేపట్టి వ్యవసాయ రంగాన్ని ఎంతగాను ప్రోత్సహించింది అని పేర్కొన్నారు వైకాపా ప్రభుత్వం హయాంలో భూ వివాదాలతో రైతులు అల్లాడుతూ సతమతం అవుతున్నారని వైసీపీ పాలనలో రీ సర్వేలు, భూ వివాదాలు మరింత పెరిగాయని వాటి పరిష్కారం కోసం రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయిందన్నారు. గత వైసీపీ పాలనలో జరిగిన తప్పిదాలను పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులను ప్రారంభించటం జరిగిందన్నారు. రైతులు తమ పంట పొలాలకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న రెవిన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చునని ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా పొలం పిలుస్తోంది కార్యక్రమ రూపొందించి పతిగ్రామనికి మునుపేప్పుడు లేని విధంగా వ్యవసాయాధికారులను పంపి పంటలను పరిశీలించి చీడపీడల నివారణకు సూచనలు ,చేయటం , ప్రభుత్వ పథకాలను వివరించటం ,తదితర ఎన్నోకార్యక్రమాలు అమలు జరుగుతున్న విషయం గుర్తు చేశారు. కాకుండా విజన్ 2047 తో రాష్టంలో అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో నదుల అను సంధానం దిశగా అడుగులు వేయటం , పోలవరం,లాంటి భారీ ప్రాజక్టులను శరవేగంగా టైం బౌండ్ గా పూర్తిచేయట , వంటి పనులను వేగవంతం చేశారన్నారు, ద్వయంసం చేసిన అమరావతి రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయని అశోక్ రెడ్డి పేర్కొన్నారు, కాకుండా ,పరిశ్రమలు, పెట్టుబదులు పెట్టేందుకు పలువురు మన ఏ. పి వైపు చూస్తున్నారని . ఇది సమర్ధ పాలనకు నిదర్శనం అన్నారు.

## విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి

**విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీంద్రనాథ రెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 2**

2025 సంవత్సరమునకు విశ్రాంత ఉద్యోగులు జీవన ప్రమాణ పత్రము(లైఫ్ సర్టిఫికెట్) సమర్పించుటకు జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు సమయము ఉందని విశ్రాంత ఉద్యోగులు తప్పని సరిగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. గిద్దలూరు ఉపకజానా కార్యాలయంలో సంఘ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి లైఫ్ సర్టిఫికెట్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం. భాస్కర్ రెడ్డి , కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ భాషపాల్గొని ఆన్లైన్లో సమర్పించారు. కాకుండా సంఘ కార్యాలయంలో కూడా ఆన్లైన్లో సమర్పించే ఏర్పాట్లు కూడా చేశామని రవీంద్రనాథ రెడ్డి పేర్కొన్నారు . ప్రతి విశ్రాంత ఉద్యోగి నిర్దేశించిన సమయంలోగా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలన్నారు.

## నూతన సంవత్సర సందర్భంగా

**దొనకొండ జనవరి 02 పెన్‌పవర్**

మండల కేంద్రంలో తాసిల్దార్ బీమా శెట్టి రమాదేవి దర్శి నియోజకవర్గ సి ఐ టి యు క్యాలెండర్ ను ఆవిష్కరించటం జరిగింది తాసిల్దార్ మాట్లాడుతూ దొనకొండ మండల ప్రజలు నూతన సంవత్సరమున సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఐశ్వర్యలతో ప్రతి ఒక్కరిలో వెలుగు నింపాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు సీ ఐ టి యు సంఘం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక రైతుల సమస్యలపై పోరాడుతుందని సమస్యలు పరిష్కరించుటకు కృషి చేస్తుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దొనకొండ మండల లైసెన్స్ సర్వేర్ చల్లం శెట్టి వెంకట్రావు దొనకొండ విఆర్ఓ మాచర్ల గంగదేవిపల్లి విఆర్ఓ తాళ్ల శివ కోటేశ్వరరావు వీఆర్వో కాశయ్య వీఆర్వో హుస్సేన్ సిఐటియు దొనకొండ మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య అధ్యక్షులు కుందుర్తి చిన్న నరసింహులు కోలా కిరణ్ కుమార్ మేళం సంతోష్ కుమార్ ఇల్లూరి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## అల్లినగరం సర్పంచ్ నివాస గృహంలో

# నూతన సంవత్సర వేడుకల కోలాహలం

**సర్పంచి బంగారు రత్నాలు, మాజీ ఎంపిటీసీ సభ్యురాలు నారాయణమ్మ ,వైసిపి నాయకులు విశ్వరూపం లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన అభిమానులు -అందరికీ ధన్యవాదాలు తెలిపి స్వీట్లు పంపిణీ చేసిన సర్పంచ్**

**కొమరోలు పెన్ పవర్ జనవరి 2**

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు అల్లినగరం పంచాయతీలోని అన్ని గ్రామాల నుంచి వైసీపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావడంతో బుధవారం ఆ గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు, వైసీపీ నేత బంగారు విశ్వరూపం నివాసగృహం కోలహలంగా మారింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకొని అల్లినగరం పంచాయతీలోని అల్లినగరం ,ఎర్రగుంట్ల, వట్టివేపమానుపల్లి ,తిమ్మారెడ్డి పల్లె, మధవ గ్రామాలతోపాటు పొరుగు పంచాయతీ లోని గ్రామాల నుంచి కూడా అభిమానులు భారీగా తరలివచ్చారు. ఆ సందర్భంగా అల్లినగరం గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు ,మాజీ ఎంపీటీసి సభ్యురాలు బంగారు నారాయణమ్మ ,వైసీపీ నేత బంగారు విశ్వరూపం తదితరులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి ,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో



అందరం సుఖ సంతోషాలతో ,ఆయురారోగ్యాలతో కలిసిమెలిసి జీవించాలని ,ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకలను ఇలాగే ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు అభిమానులకు పలహారం ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆ కార్యక్రమంలో ఆ గ్రామ ఉపసర్పంచ్ పోతుగంటి మాబు, గోల్కొండ బ్రదర్స్ అబ్దుల్ సుభాన్, చాంద్ బాషా, అబ్దుల్ సత్తార్, మజీద్, నాయబ్ రసూల్, రహంతుల్లా ,గఫూర్ ,జిలాని, రసూల్ ,మెకానిక్ రసూల్ ,చెరుకూరి కృష్ణయ్య, నాగూర్ వలి ,అప్సర్ తదితరులతోపాటు పలు గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు. కాగా మండలంలోని పలు గ్రామాలలో సర్పంచుల ,ఎంపీటీసీల నివాసాలు కార్యకర్తలతో అభిమానులతో నిండి కోలాహలంగా మారాయి. ఆ సందర్భంగా కార్యకర్తలు అభిమానులు సర్పంచులకు ఎంపీటీసీలకు తదితర నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

